నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | మే 26 , 2024 | www.navatelangana.com

పాటి అనసూయమ్మకు నివాళులర్పించిన శాసనమండలి చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పట్టణానికి చెందిన ఈనాడు విలేకరి పాటి మోహన్ రెడ్డి, పాటి మాధవ రెడ్డి తల్లి అనసూయమ్మ ఇటీవల మృతిచెందింది. శనివారం తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మోహన్‌రెడ్డిని పరామర్శించారు. అనసూయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య కోనేటి కృష్ణ చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరిటిపల్లి హనుమంతు బూరుగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారుడికి రూ. 50వేల స్కాలర్‌షిప్ అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణానికి చెందిన వనమాల శశాంక్ ఈనెల 15 నుండి 18 వరకు గోవాలో నిర్వహించిన అండర్ 15 బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో ఆలిండియా విజేతగా నిలిచారు. ఆ క్రీడాకారునికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శనివారం రూ. 50 వేలు శశాంక్ ప్రొఫెషనల్ కెరియర్‌లో ముందుకెళ్లడానికి క్లియోస్పోర్ట్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో..
మా మద్దతు తీన్మార్ మల్లన్నకే

- గత పాలకుల వల్లే నిరుద్యోగ సమస్య పెరిగింది
- కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి. జహంగీర్



నవతెలంగాణ-మునుగోడు

నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతుప్రకటిస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి.జహంగీర్ అన్నారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ మండల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయినకాంగ్రెస్ పార్టీకి మద్దతిస్తు న్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మతోన్మాద బీజేపీని ఓడించడం కోసం, బిఆర్ఎస్ అవకాశవాద రాజకీయాలను ఓడించడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకుమద్దతు ప్రకటిస్తున్నామన్నారు.గత ప్రభుత్వాలుమోడీ ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వంనిరుద్యోగ సమస్యను పెంచి పోషించిందన్నారు. పట్టభద్రులైన ఓటర్లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబండ శ్రీశైలం, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, చండూరు మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, మునుగోడు మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, పార్టీ మండల నాయకులు వేముల లింగస్వామి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

- బ్యాలెట్ బాక్స్‌లను క్లోజ్ కంటైనర్‌లో మాత్రమే పంపాలి
- వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు
- కలెక్టర్ దాసరి హరిచందన



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న 12 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ వాటిని తిరిగి రిసెప్షన్ కేంద్రాల వద్దకు తేవడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. బ్యాలెట్ బాక్సులు సీల్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే స్టిక్కర్లు, ఏజెంట్ల సంతకాలు వంటి అన్నింటిపై వివరంగా తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి 50 మంది ఓటర్లకు ఒక వైలెట్ కలర్ స్కెచ్ పెన్ ఇవ్వడం జరుగుతుందని, దాని ద్వారానే ఓటరు ఓటు వేసేలా చూడాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను క్లోజ్ కంటైనర్ లో మాత్రమే నల్గొండకు పంపించాలని కోరారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, ఫారం-16లను పరిశీలించేందుకు అన్ని జిల్లాల్లోనూ సరిపోయినన్ని బృందాలను ఏర్పాటు చేయాలని, పిఓ డైరీ పూర్తిగా కరెక్టుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రిసెప్షన్ సెంటర్లో అప్పగించాల్సిన డాక్యుమెంట్లు అన్ని పూర్తిగా అందించేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బందికి వసతులు, వారి సంక్షేమంపై దృష్టి సారించాలన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు ప్రచారం చేయకూడదనే విషయాన్ని, అలాగే 144 సెక్షన్ విధింపు, పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజు ప్రింట్ మీడియాలో జారీ చేసే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందిగా రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి సమయానికి నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ చేసే విధంగా సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేసేందుకు టీములను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళ, పురుష ఓటర్ల శాతాన్ని వేరువేరుగా పంపించాలని, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని, అంతేకాక వాటర్ బాటిల్లు, ఇంక్ పెన్నులు లాంటివి తీసుకురాకుండా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డీఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సత్తయ్యను పరామర్శించిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న చర్లపల్లి మాజీ సర్పంచ్ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వంగర సత్తయ్యను శనివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హశం, నల్లగొండ పట్టణ కార్యదర్శి ఎండి.సలీం పరామర్శించారు.ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, మధుసూదన్ రెడ్డి, నరేష్, సైదాచారి ఉన్నారు.

ఫర్టిలైజర్స్ దుకాణాలు తనిఖీ

నవతెలంగాణ - చండూరు



చండూర్ మున్సిపల్ పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్స్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రేవతి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు ,బిల్లులు పరిశీలించారు. రైతులకు విత్తన ప్యాకెట్లు ఎం.ఆర్.పి ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. లేని యెడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లులు, విత్తన ప్యాకెట్లు పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ నిఖిల్ కుమార్ మరియు నాగార్జున పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపునకు కాపులు కృషి చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి తీన్మార్ మల్లన్నకు మున్నూరు కాపులంతా ఒకటై ఓట్లు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల కార్పొరేషన్ కోసం గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపులను గుర్తించి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని కాపులంతా ఏ పార్టీలో ఉన్న పార్టీలను పక్కనపెట్టి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులు కోట్ల జగదీష్ రాష్ట్ర నాయకులను జిల్లా నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట నరసయ్య, వాసుదేవులు, మండల అధ్యక్షులు పెద్దిశెట్టి సుధాకర్, కోట్ల వెంకటేశ్వర్లు, శ్రీను , రంగయ్య పొన్నాల శ్రీను, మున్నూరు కాపులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు శాపంగా మారిన ఇంటర్ బోర్డు'

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు విద్యార్థులు ప్రశ్నలకు సరైన సమాధానం రాసిన తక్కువ మార్కులు వేయడం సిగ్గుచేటన్నారు. ఇంటర్ పేపర్ మూల్యాంకన సీనియర్ అధ్యాపకులచే చేపిస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవికావన్నారు.మిడిమిడి జ్ఞానం కలిగిన వారిని ట్యూటర్లను, జూనియర్ లెక్చరర్స్ తో పేపర్లు మూల్యాంకన చేయడం వల్ల ఇదంతా జరుగుతుందన్నారు.ఇంటర్మీడియట్ బోర్డ్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడమే కాకుండా మార్కులు తక్కువగా వచ్చాయని, ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలకు కారణమైందన్నారు.

రిజర్వేషన్లు ఇవ్వకుండా ముందుకెళ్తే ...
ఎన్నికలను అడ్డుకుంటాం

- జూన్ 8న మహాధర్నా 15న సెక్రటేరియట్ ముట్టడి
- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్

నవతెలంగాణ-నల్లగొండటౌన్



స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ముందుకు వెళ్తే ఎన్నికలను అడ్డుకుంటామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం నల్గొండ జిల్లా యాదవ సంఘం భవనంలో వివిధ బీసీ, కుల సంఘాల నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలన్నారు. కానీ..లోక్ సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్, అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ది పొందిన కాంగ్రెస్..మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కులగణన చేయకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ముఖ్యంగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే.. జూన్ 8న ఇందిరాపార్కు దగ్గర వేలాది మందితో మహాధర్నా కార్యక్రమం చేస్తామని, అప్పుడు కూడా మొండిగా వెళ్తితే.. జూన్ 15న సెక్రటేరియట్ ను దిగ్బంధనం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ నేత చెరుకు సుధాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను నిజాయితీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కుల, బీసీ సంఘాలు వివిధ స్థాయిల్లో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే బీసీ జనసభ తలపెట్టిన జూన్ 8న మహాధర్నా 15న సెక్రటేరియట్ ముట్టడికి బీసీ సంఘాలు, కుల సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుగు లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మైదాసు సంజయ్, ఎంబీసీ జాతీయ కన్వీనర్ సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్, అడ్వొకేట్ జేఏసీ లొడంగి గోవర్ధన్ యాదవ్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ యాదవ్, యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ, కె.పర్వతాలు, ఎ. చంద్రయ్య, సంకరబోయిన శివకుమార్, పొడిశెట్టి అరవింద్, మునాస ప్రసన్నకుమార్, పి.ఆనంద్ గౌడ్, జి. దశరథ, వలకీర్తి శ్రీనివాస్, పగిళ్ల క్రిష్ణ, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేయాలి

- జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నల్గొండ, ఖమ్మం ,వరంగల్ పట్టభద్రుల నియోజక వర్గం ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య ఉద్యోగస్తులకు, విద్యావంతులను, మేధావులను, నిరుద్యోగ యువతి, యువకులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యేచిరుమర్తి లింగయ్య క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడారు. శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్ రెడ్డి ,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి , ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య , మండల నాయకులు యానాల అశోక్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు విష్ణు , వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని సినీ స్వరాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 26వ తేదీ ఆదివారం మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడలోని ఎస్సార్ డీజీ పాఠశాలలో సాయంత్రం ఐదు గంటల నుండి 10 గంటల వరకు ఎన్టీఆర్ నటించిన చిత్రాల నుండి పాటలను గాయనీ గాయకులు ఆలపిస్తారని నిర్వాహకులు జకినాలపల్లి శ్రీనివాసచారి, కందుకూరి సుదర్శన్, ఏలే సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని రచయితలు, కవులు, కళాకారులు ,మేధావులు, కళాభిమానులు, పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు జయంతిని దిగ్విజయం చేయాలని కోరారు.

ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-పెద్దవూర

బీజేపీ నల్లగొండ, ఖమ్మం,వరంగల్,పట్టభద్రుల ఎంఎల్‌సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితారెడ్డి శనివారం అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళామోర్చ జిల్లా కార్యదర్శి గుజ్జుల పద్మ, మండల అధ్యక్షులు ఏరుకొండ నర్సింహ,కిసాన్ మోర్చాఅధ్యక్షుడు మట్టారెడ్డి, జగన్, శ్రీను, పెద్దులు, తదితరులు పాల్గొన్నారు.

గుమ్మి దమయంతి వర్ధంతి

- నివాళులర్పించిన చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ- చిట్యాలటౌన్



చిట్యాల మాజీ ఉప సర్పంచ్ గుమ్మి బుచ్చిరెడ్డి సతీమణి దమయంతి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి శనివారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మి బుచ్చిరెడ్డి, దమయంతి దంపతులు గ్రామ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి. జహంగీర్, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ , దమయంతి వారి కుమారులు వెంకట పాపిరెడ్డి, రాంరెడ్డి (కెడ్రాయ్ వైఎస్ చైర్మెన్), రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు, వనపర్తి వెంకటేశ్వర్లు,వనమా వెంకటేశ్వర్లు, కోమటి రెడ్డి రాంరెడ్డి,సామ దామోదర రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే వారి మోసాలను అంగీకరించినట్టే

- మాజీ ఎమ్మెల్యే రమావత్‌రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వారి మోసాలను అంగీకరించినట్టేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఓట్లు అభ్యర్థించారు.శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. రైతులను మోసం చేసి, ఇచ్చిన హామీలు అమలుచేయకుండా మొద్దునిద్రపోతున్న కాంగ్రెస్‌కు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో నీల రవి, గాజుల రాజేష్,వేముల రాజు,ఇలియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించండి

నవతెలంగాణ- నకిరేకల్



రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించాలని నకిరేకల్ వ్యవసాయ సహాయ సంచాలకులు డి. రామారావు నాయక్ విత్తన డీలర్లకు సూచించారు. శనివారం స్థానిక పట్టణంలోని రైతు వేదికలో విత్తన డీలర్ల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన డీలర్లకు పలు సూచనలు చేశారు వానాకాలం సీజన్ లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి నకిలీ విత్తనాలను అరికట్టాలన్నారు. గ్రామాలలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేని హెచ్టి కాటన్ విత్తనాలను విక్రయిస్తే డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు విత్తనాల కొనుగోలు విషయంలో అధికృత డీలర్ల వద్ద కొనుగోలు చేసి రసీదు పొందాలన్నారు. విత్తన ప్యాకెట్ పై జేక్ అప్రూవల్ ఉండే విధంగా చూసుకుని పంటకాలం పూర్తయ్యే వరకు విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను, వాడిన విత్తన ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ జానీ మియా, ఏఈవోలు లింగయ్య, నాగరాజు, హిదయతుల, బి టి యం విక్రమ్ సందీప్, డీలర్లు మురారిశెట్టి కృష్ణమూర్తి, కోటగిరి శ్రీనివాస్, నాతి సైదులు, గజ్జల హనుమాన్, దాసరి రాజేందర్ పాల్గొన్నారు.

పెరుగుతున్న ఫాసిజం ప్రమాదం పై సెమినార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 27న శేషు సంస్మరణ సభ సందర్భంగా 'పెరుగుతున్న ఫాసిజం ప్రమాదం' అనే అంశంపై స్థానిక మిర్యాలగూడలోని యూటీఎఫ్ భవన్‌లో సెమినార్ ఉంటుందని శేషు మిత్ర మండల సభ్యులు తెలిపారు. స్థానిక అమరవీరుల స్థూపం వద్ద శనివారం కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న ఫాసిజం ప్రమాదకరంగా మారిందని ఈ అంశంపై సమగ్ర విశ్లేషణ అందించడానికి వీక్షణ సంపాదకులు ఎన్.వేణుగోపాల్ ముఖ్యవక్తగా హాజరవుతున్నారని తెలిపారు. ప్రజాసంఘాలు, విద్యావంతులు, మేధావులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మౌజం హుస్సేన్, విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటినాగయ్య భిక్షమయ్య, డాక్టర్ రాజు, హరికృష్ణ, నారాయణ రెడ్డి, గులాంఅహ్మద్, నాయుడు, సుదర్శన్, హఫీజ్ పాల్గొన్నారు.

ఎంపీపీ ఎన్నికలో బీఆర్ఎస్ విఫలం

- కాంగ్రెస్ ఎంపీటీసీ నాతాల వనజ

నవతెలంగాణ - చండూర్

మెజార్టీ ఎంపీటీసీ సభ్యులు ఉన్నా చండూరు ఎంపీపీ ఎన్నుకోక పోవటం బీఆర్ఎస్ పార్టీ చేతగాని తనానికి నిదర్శనమని కాంగ్రెస్ కస్తాల ఎంపీటీసీ నాతాల వనజ విమర్శించారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ మొదటి రోజు ఐదుగురు సభ్యులు హాజరుకగా కోరం లేక ఎంపీపీ ఎన్నిక వాయిదా వేశారని, మరుసటి రోజు ఒక్కరు కూడా హాజరుకాకపోవటం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తమ అంతర్గత విభేదాలను పక్కన పెట్టి ఎంపీపీ ఎన్నికకు సహకరిస్తే ప్రజలు హర్షించేవారన్నారు. ఎంపీపీ ఎన్నికల్లో అలసత్వం వహించిన బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ ఆర్డీఓ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్డీఓ శ్రీనివాసులు శనివారం తెలిపారు.తెలిపారు.డివిజన్‌పరిధిలోని పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి 18 కేంద్రాలు ఉన్నాయన్నారు.ఈ కేంద్రాలలో ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభదులు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. స్త్రీలు పురుషులు, థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 13160 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నట్టు తెలిపారు.

HUZUR NAGAR DIVISION MLC FINAL STRENGTH OF VOTERS

Sl.no	PS No	DIVISION	Location	PS Name	Male	Female	Third Gender	Total
1	[illegible]	HUZURNAGAR	Neredcherla	Zilla Parishad High School, Room No.1	487	273	0	760
2	[illegible]	HUZURNAGAR	Neredcherla	Zilla Parishad High School, Room No.2	485	290	0	775
3	[illegible]	HUZURNAGAR	Neredcherla	Zilla Parishad High School,Room No.3	519	236	0	755
4	[illegible]	HUZURNAGAR	Palakeedu	[illegible]	626	253	0	879
5	[illegible]	HUZURNAGAR	Mattampally	Viveka Vardhani High School Room No 1 [illegible]	632	201	0	833
6	[illegible]	HUZURNAGAR	Mattampally	Viveka Vardhani High School Room No 2 [illegible]	705	299	0	1004
7	[illegible]	HUZURNAGAR	Mellacheruvu	[illegible]	960	374	0	1334
8	[illegible]	HUZURNAGAR	Chintalapalem	Zilla Parishad High School, Chintalapalem	590	201	0	791
9	[illegible]	HUZURNAGAR	Huzur Nagar	Vijaya Vidya Mandir High School (Room No 1) Huzurnagar	170	86	0	256
10	[illegible]	HUZURNAGAR	Huzur Nagar	Vijaya Vidya Mandir High School (Room No 2) Huzurnagar	278	114	0	392
11	[illegible]	HUZURNAGAR	Huzur Nagar	ZPHS NSP Camp (Room No 1) Huzurnagar	185	96	0	281
12	[illegible]	HUZURNAGAR	Huzur Nagar	ZPHS NSP Camp (Room No 2) Huzurnagar	498	303	0	801
13	[illegible]	HUZURNAGAR	Huzur Nagar	Govt High School (Room No 1)	419	278	0	697
14	[illegible]	HUZURNAGAR	Huzur Nagar	Govt High School (Room No 2)	353	259	0	612
15	[illegible]	HUZURNAGAR	Huzur Nagar	Govt High School (Room No 3)	282	127	0	409
16	[illegible]	HUZURNAGAR	Garidepally	ZPHS Garidepally (Room No 1)	612	268	0	880
17	[illegible]	HUZURNAGAR	Garidepally	ZPHS Garidepally (Room No 2)	365	274	0	639

కోదాడలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శనివారం పట్టణంలో పర్యటించారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ, మిర్యాలగూడలలో పర్యటించారు.కోదాడలోని డీసీసీబీ మాజీ చైర్మెన్ పాండురంగారావు నివాసానికి విచ్చేశారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పాండురంగారావుతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మెన్ పాండురంగారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు వంగవీటిరామారావు, ఎంపీపీ రాణి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇండియా కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలపట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థికి పట్టభద్రులు పట్టం కట్టాలన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో లౌకికవిలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్‌కు



మద్దతు ఇస్తున్నామన్నారు.విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, యువతి, యువకులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లాపల్లి నర్సింహారావు, వేల్పుల వెంకన్న, దండా వెంకట్‌రెడ్డి, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-మఠంపల్లి

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు సీపీఐ(ఎం) పూర్తి మద్దతు ప్రకటించామని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యాపాండునాయక్, మండల కార్యదర్శి మాలోతుబాలునాయక్ తెలిపారు.ఈవిషయమై శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తీన్మార్‌మల్లన్న సమాజంలో అన్నివర్గాల ప్రజల కోసం జర్నలిస్టుగా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.గతఎన్నికల్లో తక్కువమెజార్టీతో ఓడిపోయారని, ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలవబోతున్నాడన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, తదితులు పాల్గొన్నారు.

ఘనంగా వసంతసేవ,పూర్ణాహుతి

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహుని కల్యాణోత్సవాలలో భాగంగా శనివారం వసంతసేవ, పూర్ణాహుతినిర్వహించారు. చక్రతీర్థం, అనాహోమం, తోపుఉత్సవం, అశ్వవాహనోత్సవం, ధ్వజారోహణం, మౌనబలి వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమాలలో అనువంశికధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరువిజయ్‌కుమార్, కార్యనిర్వహణఅధికారి సిరికొండనవీన్, వేదపండితులు బొ[ర]ావాసుదేవాచార్యులు,దేవాలయఅర్చకులు తూమాటికృష్ణమాచార్యులు,తూమాటి శ్రీనివాసాచార్యులు, బ్రహ్మచార్యులు,రామాచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీనర్సింహామూర్తి, బద్రీనాథ్ చార్యులు,పనిభూషణమంగాచార్యులు పాల్గొన్నారు.

కుడకుడ గుండ్లకుంటచెరువులో రూ.10 లక్షల చేపలు మృతి

- కారణమైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

చేపల కాంట్రాక్టర్ అనాలోచిత నిర్ణయంతో పట్టణంలోని కుడకుడలో గల గుండ్లకుట చెరువులో రూ.10 లక్షల విలువచేసే చిన్న పెద్దచేపలు మృత్యువాత పడ్డాయని కుడకుడ మత్స్యసహకార సంఘం అధ్యక్షులు కొన్నెబోయినవెంకన్న తెలిపారు.శనివారం స్థానిక



గుండ్లకుంటచెరువు వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.10 లక్షల విలువ చేసే పది టన్నుల చేపలు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు.రెండేండ్ల పాటు చేపల కాంట్రాక్టర్లు షేక్ ఖలీల్, జహీర్‌లు చెరువును లీజుకు తీసుకున్నట్లు తెలిపారు.మరో 15 రోజుల్లో లీజు గడువు ముగుస్తుండడంతో కాంట్రాక్టర్ శుక్రవారం రాత్రి వరకు చేపలు పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం చెరువులో నీరుండడంతో చేపలను పైకి లేపేందుకు బ్లీచింగ్ మోతాదుకు మించి చల్లడంతో చేపలు మృత్యువాత పడ్డాయని తెలిపారు.పెద్దచేపలు మాత్రమే కాకుండా చిన్న పిల్లలు కూడా మృతి చెందాయన్నారు.పిల్ల చేపలు పెరిగితే మత్స్యకారులకు ఆదాయం వస్తుందని ఇప్పుడు అవి కూడా చనిపోవడంతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తంచేశారు.చేపపిల్లలు చనిపోవడం జరిగిందని తమకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, కాంట్రాక్టర్‌ను కోరితే రూపాయి కూడా ఇవ్వం... మీకు చేతనైంది చేసుకోవచ్చని దురుసుగా సమాధానం చెబుతున్నాడన్నారు.ఈ విషయమై తాము పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొనేబోయిన పున్నయ్య, కార్యదర్శి ఈదయ, శ్రీను, నాగరాజు, ఉప్పలయ్య, సత్య నారాయణ, భారతమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈసీ అనుమతితో బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలక్షన్ కమిషన్ అనుమతితో ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సరస్వతి ఉన్నత పాఠశాలలో టీపీయూఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆరేండ్లుగా బదిలీలు నిర్వహించకపోవడంతో మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాక 8 ఏండ్లుగా పదోన్నతులు లేక అనేక పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరతతో పాఠశాల విద్యావ్యవస్థ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నదని వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రామ్మూర్తి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యా రాణి, యామా రమేశ్, జిల్లా కోశాధికారి బ్రహ్మచారి, యాణాల వెంకట్‌రెడ్డి, తిరుమలేష్, సాయికుమార్, పూల్‌సింగ్, సతీష్, శ్రీదేవి, రేణుక, కళావతి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, ప్రభాకర్, దశరథ, కృష్ణారెడ్డి, సంతోష్‌కుమార్, నవీన్‌రెడ్డి, దనేశ్వర్‌రావు, సురేష్, కార్తిక్‌రెడ్డి, వినయ్, లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

చెరువుమట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో మంచినీళ్లకుంటచెరువులో కొంతమంది వ్యక్తులు అనుమతులు పొందకుండా చెరువు మట్టిని విచ్చలవిడిగా తరలిస్తున్నారని,వారిపై రెవెన్యూఅధికారులు చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి గంట నాగయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కొన్ని రోజులు తమ సొంత ప్రయోజనాల కోసం చెరువుమట్టిని వాడు కుంటున్నారని, ఇది చట్ట వ్యతిరేకమని తెలిపారు.వెంటనే అధికారులు స్పందించాలన్నారు. రెవెన్యూ అధికారులు చెరువువద్దకు వెళ్లి పరిశీలన చేసి వాస్తవాన్ని తెల్పిన వాళ్లకు హెచ్చరికలు జారీ చేసిన మట్టి తరలింపుదారులు పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు వారిపై, వాహనాలపై కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఆందోళనను కొనసాగిస్తామని హెచ్చరించారు.

పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రమాదవశాత్తు గాయాలపాయలై విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మామిడాల మాజీ ఎంపీటీసీ దుప్పెల్లి అబ్బాస్‌ను శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నివాసానికి చేరుకుని పరామర్శించారు.ఆయన యోగక్షేమాలు అడిగి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, జమ్మిలాల్, వీరయ్య,రామునాయక్, సోమ్లానాయక్, సురేష్ పాల్గొన్నారు.

నేటి సాయంత్రం 5 గంటల నుండి 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-తిరుమలగిరి



నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంతంగా నిర్వహించేందుకు మే 25 శనివారం సాయంత్రం 5 గంటల నుండి, మే 28 మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు శుక్రవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.వారి ఆదేశాల మేరకు శనివారం ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున శనివారం సాయంత్రం 5:00 నుండి తిరుమలగిరి మండలంలోని గ్రామాలు, పట్టణ పరిధిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమావేశాలు, సభలు నిర్వహించడం నిషిద్ధమన్నారు.జనం గుంపులు గుంపులుగా,ఐదుగురి కంటే ఎక్కువ సమూహంగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇంటింటి ప్రచారం నిర్వహించడం కానీ, పదునైన ఆయుధాలు, కర్రలు, కత్తులు, రాళ్ల వంటివి వెంట తీసుకెళ్లడాన్ని నిషేధించామని, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

900 కిలోల బెల్లం,600 కిలోల పట్టిక పట్టివేత

- రెండు వాహనాలు స్వాధీనం
- ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ పట్టణ శివారులో ఎక్సైజ్ పోలీసులు జరిపిన దాడులలో 900 కేజీల బెల్లం, 600 కేజీల పట్టిక పట్టుబడిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి ఒక బైక్, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.అందులోని 900 కిలోల బెల్లం, 600కిలోల పట్టిక పట్టుబడింది. వాహనాల్లో ఉన్న ఐదుగుర్ని విచారణ చేయడంతో పాటు కేసు నమోదు చేశారు.వీటి విలువ రూ.1.25 లక్షలు ఉంటుంది. దాడుల్లో పాల్గొన్న సీఐ శంకర్, ఎస్సైలు రామ కృష్ణ, యాదయ్య, గోవర్ధన్‌తో పాటు సిబ్బందిని నల్లగొండ డీపీఓ లక్ష్మీనాయక్ అభినందించారు.



నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-కోదాడరూరల్

నకిలీ విత్తనాలు అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ రాము, మండల వ్యవసాయ అధికారిని రజని అన్నారు.శనివారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫర్టిలైజర్స్ కంపెనీ విత్తనాలు అమ్మే దుకాణాల డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.నకిలీ విత్తనాలను రైతులకు అమ్మవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.

వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్థికంగా ఉన్న ప్రతి ఒక్కరూ తమవంతుగా ఎంతోకొంత పేదవారికి సహాయ సహకారాలు అందించాలని వాసవి వనితా క్లబ్ సూర్యాపేట అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి అన్నారు.శనివారం స్థానిక వాణిజ్య భవన్‌సెంటర్‌లో పేద ప్రజలు అడ్డా కూలీలకు వాసవి వనితా క్లబ్ సభ్యులు పారెపల్లి వెంకన్నజ్యోతి కుమారుడు ఎన్నారై మహేష్,శ్రావణిల కుమారుడు శ్రీ హన్ 2వ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు.శ్రీహన్ తల్లి దండ్రులు తన కుమారుడి పుట్టినరోజు పేద ప్రజలమధ్య జరుపుకొని సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సీనియర్‌నాయకులు పసుపర్తి కృష్ణమూర్తి, పారెపల్లి వెంకన్న, జ్యోతి, మహేష్,శ్రావణి, శ్రీహన్,పద్మనీరజ పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రాంచందర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్



మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారం దక్కించుకుందని బీజేపీ సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామ్‌చందర్‌రావు అన్నారు. ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో భాగంగా బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పట్టణంలోని పెరిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఐదు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల కోదాడ అసెంబ్లీ ఇన్‌చార్జి విద్యాసాగర్, అసెంబ్లీ కన్వీనర్ కనగాలనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, సీనియర్ నాయకురాలు నూనె సులోచన,కవితారెడ్డి, ఓరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-తుంగతుర్తి

చదువుకున్న వాళ్ళు,మేధావులు,విద్యావంతులు సమాజానికి ఉపయోగపడే వారిని ఎన్నుకోవాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శాసనమండలి ఉపఎన్నికలలో భాగంగా శనివారం మండలపరిధిలోని వెలుగుపల్లి, కేశవాపురం,కాశీతండా, సింగారంతండా, సంగెం,గుడితండా,కొత్తగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే వ్యక్తిని చట్టసభల్లోకి పంపాలన్నారు.కాంగ్రెస్‌అభ్యర్థి ప్రశ్నించే గొంతుక ఎలా అవుతారన్నారు.ఇప్పటిదాకా నిరుద్యోగభృతి విషయంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్‌పై ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.ప్రజల పక్షాన అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే అభ్యర్థి రాకేశ్‌రెడ్డి అన్నారు.దందా కోసం డబ్బు కోసం పనిచేసే వ్యక్తులను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈనెల 27న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,మల్యాలరాములు,జటంగి రవి,ఎంపీటీసీ ఎలేజర్, మల్లెపాకరాములు,గుడిపాటి వీరయ్య,ఎంపీటీసీ కవిత,తూము వెంకన్న, గోపినాయక్, నాగునాయక్,రవినాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలకేంద్రంలో ఈ నెల 27న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఉపఎన్నికకు సంబంధించిన పోలింగ్‌కేంద్రాలను ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు శనివారం పరిశీలించి మాట్లాడారు. పోలింగ్ బూత్ వద్ద సౌకర్యాలైన తాగునీరు, టెంట్లు, మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ దొడ్డి నరేష్, పంచాయతీ కార్యదర్శి శివ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటువేసి గెలిపించాలని జనసమితి లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ చంద్రకాంత్ విజ్ఞప్తి చేశారు.ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం స్థానిక కార్యాలయంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీ, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచామని పేర్కొన్నారు.మార్పు కోసం అందరం కలిసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో లీగల్ సెల్ జిల్లా కోకన్వీనర్ వీరేశ్‌నాయక్, ఇట్ట మల్ల శ్రీనివాస్, సతీష్, గోపి, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర



కోదాడలో...

సోషల్ మీడియా కన్వీనర్ గద్దల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర శాఖ పట్టబద్రులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల అందర్నీ పరిశీలించిన తర్వాత ప్రశ్నించే గొంతుక అందరి పక్షాన నిలబడే తీన్మార్ మల్లన్నకే మద్దతు తెలిపాలన్నారు.

తిరుమలగిరి : 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మండల కేంద్రంలోని అపోలో మెడికల్ షాపులో పనిచేస్తున్న పట్టభద్రులను ఎమ్మెల్యే మందులసామేలు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్టభద్రునికి వివరిస్తూ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ అరాచక పాలనలో ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన మల్లన్నకు పట్టభద్రులు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మండల అధ్యక్షులు ఎలిసోజునరేష్, మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలోని పట్టభద్రులను మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు కలిసి తీన్మార్ మల్లన్నకు ఓటేసి గెలిపిం చాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మామిడి అజయ్, లింగారెడ్డి, పరమేశ్, మాధవి, ఇమ్మడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగారం : తీన్మార్ మల్లన్న గెలుపుతో పట్టభద్రుల బంగారు భవిష్యత్తుకు మలుపు తిరుగుతుందని తీన్మార్ మల్లన్నను పెద్దల సభకు పటభద్రులు పంపించాలని కాంగ్రెస్ మండల సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ అధ్యక్షులు షేక్ అక్బర్ పాషా కోరారు.ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పెన్‌పహాడ్ : సీపీఐ(ఎం) బలపరిచిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని లింగాల, దూపాడు గ్రామాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చిరాములు, రాములు, వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా నిత్యం ప్రజల సమస్యలపై తన గళం, కలం ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజలకు అండగా నిలిచిన తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలని కాంగ్రెస్ మండలనాయకులు నారాయణప్రవీణ్‌రెడ్డి కోరారు.స్థానికంగా ఆయన మాట్లాడారు.సీఎం రేవంత్ సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం బతకాలన్నా రాజ్యాంగం అమలు జరగాలన్నా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.

మునగాల : ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ స భ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు.శనివారం బరాఖత్‌గూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు.నిరుద్యోగులు ప్రజా సమస్యలపై గళమెత్తే మల్లన్నకు విద్యావంతులు,మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య,బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య,సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కోరారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్,జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు గంగరాజు, మిట్టగడుపుల అనోక్, కుంచాల ప్రవీణ్‌రెడ్డి,కటకం వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, ఎండి అబ్దుల్, రాము, జలంధర్, శ్రీను పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : ఈనెల 27న జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రింట్ మీడియా ప్రతినిధులు దాచేపల్లి దయాకర్‌రెడ్డి, దుగ్గి ఉషశ్రీ,ధూళిపాల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎస్‌కె.సైదా,కొత్త మధు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని ఆర్డీవో శ్రీనివాసులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని, ఉపాధ్యాయులను ఉద్యోగులను కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు ఎస్‌కె.మన్సూర్‌అలీ,మైనార్టీ సెల్ నాయకులు ఎస్‌కె.సైదా, వల్లపుదాసు కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోతులజ్ఞానయ్య, జక్కులమల్లయ్య, ముసం సత్యనారాయణ, బంటు సైదులు, మీసాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి కోరారు.పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ,రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమీలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,వట్టెపు సైదులు, సీఐటీయూ జిల్లా నాయకులు శీలం శ్రీను,ఎలకసోమయ్యగౌడ్,జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ, పట్టణనాయకులు తుమ్మకొమ్మ యోనా,జక్కుల వెంకటేశ్వర్లు,రేపాకులమురళి,చిన్నంవీరమల్లు, శీలంవెంకన్న,పాశం వీరబాబు,గనపవరపు శ్రీను, దుగ్గి వేణు, ఉప్పతల వెంకన్న పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

కోదాడరూరల్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి పట్టభద్రులు పట్టం కట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. విద్యావంతులు, మేధావులు,ఉపాధ్యాయులు,ఉద్యోగులు, కార్మికులు, యువతి, యువకులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని, మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు.తీన్మార్ మల్లన్న గెలవడం ద్వారా యువతి, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెరుగుతాయని తెలిపారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడే వారిని ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తే అయన్ను గెలిపించాలని అభ్యర్థించారు.సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో ఆ పార్టీ పట్టణకమిటీ సభ్యులు దాసరిశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com

తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల సమావేశం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారుల సమావేశం, ఆలేరు మండల కేంద్రంలో శనివారం సీపీఐ కార్యాలయంలో సామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ,పాలకులు మారిన కళాకారుల రాతలు మారలేదని తెలిపారు. కళాకారులకీ ఇందిరమ్మ ఇల్లు ,ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో ,కళాకారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో శంకరయ్య, ఐలయ్య మల్లయ్య యాదయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపల్ లోని 11, 12వ వార్డులలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరుతూ మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, ఆత్మ చైర్మెన్‌తో జల్లి నరసింహులు తో కలిసి పట్టభద్రులను కలిశారు. కరపత్రాలు పంపిణీ చేసి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ప్రజలకు మాయమాటలు చెప్పి క్యూ న్యూస్, యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్రమ వసూళ్లకు పాల్పడ్డాడని ఆరోపించారు. టీవీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వడంతోనే, కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తే విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జింకల భరత్, ఎండీ మహిమూద్, నారాయణ సిద్దులు, జలందర్ తదితరులు పాల్గొన్నారు.

అంతా ప్లాస్టిక్ మయం



- నాలాల్లో ఎక్కడ పూడిక అక్కడే
- వర్షకాలంలో మురుగు కాలువలు పొంగిపొర్లే అవకాశం
- ప్రబలనున్న అంటువ్యాధులు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో అంతా ప్లాస్టిక్ మాయంతో నిండిపోతున్నది. మూసి కాలువ గంధమల్ల నుండి ఆలేరు మీదుగా మోటకొండూర్ ఆత్మకూర్, మోత్కూర్ గుండాల మండలాల మీదుగా వెళ్లే కాలువలు చూసిన మురుగు కాలువలు, చెరువులు, కుంటలు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతుంది. ఇలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ప్రజలపై ఉంది. వేసవికాలం పురస్కరించుకొని జిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రాలు ముఖ్యంగా నూతనంగా నిర్మించిన స్వర్ణగిరికి, యాదగిరిగుట్ట మాదిరిగానే వేలాదిమంది ప్రతిరోజు తరలివస్తున్నారు. దీంతో ఉపయోగించుకొని పడవేసిన ప్లాస్టిక్ వస్తువులు, బాటిల్స్ ను బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల కుప్పలు తెప్పలుగా నిండిపోతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల ముందు పూర్తిస్థాయిలో ప్రణాళికలు లేకుండా భువనగిరి మున్సిపాలిటీలో ఓపెన్ మురుగు కాలువలను మూసివేశారు. కానున్న వర్షాకాలంలో ఈ మురుగు కలవాలంతా ప్లాస్టిక్ వెతకాలకు నిండిపోయి మురుగు నీరు అంతా రోడ్డుమీదికి పొంగిపొర్లే అవకాశాలున్నాయి. వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని నాలాలలోని పూడికల మట్టిని వ్యర్థాలను వెంటనే తొలగించాలి లేకుంటే ప్రజలు అనారోగ్యం పాలవుతారు.

ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ ?

ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పని తెలిసిన దొంగచాటుగా విక్రయాలు సాగిస్తూనే ఉన్నారు. నింగి నేల గాలి, నీటి కాలుష్యంతో నింపి వేస్తున్నారు. జిల్లాలోని మూసి రసాయన కాలుష్యాలకు ప్లాస్టిక్ వ్యర్థాలతో కప్పివేస్తున్నారు. ప్లాస్టిక్ వల్ల లక్షలాదిపక్షులు మూగజీవనం ప్రాణాలు వదులుతున్నాయి. భూమి అంతర్భాగంలో కరగలేక విషవాయువులు విలువరుస్తూ మన ఊపిరితిత్తులు క్షీణిస్తున్నాయి. మనకు చాలామందికి ప్లాస్టిక్ పైన మమకారం చావట్లేదు. దేశంలో ప్లాస్టిక్ వాడకుండా దశలవారీగా నియంత్రగాను 2022లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఐటమ్స్ వాడకండి నిషేధానికి ప్రధాని మోడీ దేశవ్యాప్తంగా ప్రతిజ్ఞ చేయించారు. జూలై 1 2022లో కొత్త నిబంధన అమల్లోకి వచ్చిన యాదాద్రి జిల్లాలో అమలు కావడం లేదు. పర్యావరణ ఆటవి వాతావరణ, పర్యావరణ మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి, నిషేధాన్ని ప్రకటించింది. జూలై మొదటి వారంలో మాత్రమే వారికి నియంత్రణపై గుర్తుకు వస్తుంది. మున్సిపాలిటీ కేంద్రాలలో క్రమంగా ప్లాస్టిక్ అమ్మకాలు చేస్తున్న పై నామమాత్రంగా దాడులు చేస్తున్నారు. అవసరమైతే ముందస్తుగా వారి దగ్గర లంచలు తీసుకుంటూ ప్లాస్టిక్ నిషేధం పట్టించుకోవడం లేదు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్?

సింగిల్ యూస్ ప్లాస్టిక్ అంటే ఒక్కసారి మాత్రమే ఉపయోగించగల ప్లాస్టిక్‌తో తయారు చేసిన ఉత్పత్తులు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ల కింద వస్తువుల ప్యాకేజింగ్ నుంచి సీసాలు-షాంపూ, డిటర్జెంట్, సౌందర్య సాధనాలు), పాలిథిన్ బ్యాగ్‌లు, ఫేస్ మాస్క్‌లు, కాఫీ కప్పులు, క్లాంగ్ ఫిల్మ్, చెత్త బ్యాగ్‌లు, ఫుడ్ ప్యాకేజింగ్ వంటి వాటి ఉత్పత్తులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్ వస్తువులు నిషేధం యాదాద్రి భువనగిరి జిల్లాలో కనబడడం లేదు . జిల్లాలోని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలు అమలు చేయడం లేదు. అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వాడకం అమ్మకాలు, వాడకం పెరిగిపోయాయి. ప్లాస్టిక్ బహిరంగ ప్రదేశాలలో ఉన్న వ్యర్థాలను ఏరుకొని తీసుకపోయే వ్యక్తుల వల్ల కొద్దిగా సమస్య పరిష్కారమైనప్పటికీ పూర్తిస్థాయిలో కావడం లేదు. స్థానిక సంస్థల అధికారులు పట్టించుకోవడం లేదు. జాతర్ల జరిగేటప్పుడు ఈ ప్లాస్టిక్ ఎక్కడపడితే అక్కడ వదిలి వెళుతున్నారు. ఎక్కడపడితే అక్కడ వదిలిపెట్టి వెళ్తున్నారు పర్యావరణం అంతా కాలుష్యం అవుతున్నాయి.

ఉత్పత్తి అమ్మకాలను నిషేధించాలి

పల్లెపాటి నాగరాజు

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉత్పత్తి చేస్తున్న ప్లాస్టిక్ కంపెనీలను గుర్తుపట్టి నిషేధించాలి. పట్టణ, గ్రామాలలో ప్లాస్టిక్ సంచులను గ్లాసులను ఇతర వస్తువులను అమ్మకాలు చేస్తున్న వాటిని నియంత్రించాలి.

పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ నాయకులతో కలిసి ఆయన సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ జాతీయ రహదారికి అత్యంత దగ్గర ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 16 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా ఆరుగురితో అరకొర వైద్యం అందిస్తున్నారని మండిపడ్డారు. డయాలసిస్ సెంటర్‌లో డయాలసిస్ డాక్టర్ పర్యవేక్షణలో నిర్వహించాల్సిన డయాలసిస్ నిర్వహించకుండా టెక్నీషియన్ ద్వారా నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. పేదలకు ఉచిత నాణ్యమైన వైద్యాన్ని అందించాలని డిమాండ్‌చేశారు. బస్తీ దవాఖానాలో ఎల్లవేళలా డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, గడ్డం వెంకటేశ్, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, ఉప్పాగుల శ్రీను, ఎమ్‌డి.ఖయ్యూమ్ పాషా, ఎమ్‌డి.జానీ, కలకుంట్ల శివకుమార్ పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు, మెడికల్ అండ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న రంగాల ఉద్యోగులకు రెండు ,మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న 73 షెడ్యూల్ ఇండస్ట్రీల్లో రాష్ట్రం ఆవిర్భావం నుంచి వేతనాలు జీవో రెన్యువల్ చేయలేదని కేసీఆర్ ప్రభుత్వాన్ని కార్మికులు గద్దె దించారన్నారు. ఇప్పుడు ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘంజిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, గొరిగి సోములు జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ ,బోడభాగ్య ,తుర్కపల్లి సురేందర్, సుబ్బారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతాళలేక వికలాంగుడు ఆత్మహత్య

నవతెలంగాణ-వలిగొండ రూరల్



అప్పులబాధ తాళలేక వికలాంగుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పులిగిల్ల గ్రామానికి చెందిన బుగ్గ బీరప్ప (47) శారీరక వికలాంగుడు. కిరాణా షాప్‌ను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గతేడాది క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా ఆరోగ్య శ్రీ కార్డు వర్తించక పోవడం వల్ల సుమారు నాలుగు లక్షల రూపాయల అప్పు చేసాడు. చేసిన అప్పులు తీరక కిరాణా షాప్ సక్రమంగా నడవక ఆర్థిక ఇబ్బందులు పడుతూ శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు భువనగిరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రి కి తరలించగా చికిత్స పొందుతూ అదే రాత్రి మరణించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి భౌతిక దేహం పై ఎర్రజెండాను కప్పి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అప్పుల బాధతో మరణించిన బీరప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి-సీపీఐ(ఎం)

ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి మృతి చెందిన బుగ్గ బీరప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పులిగిల్ల మాజీ సర్పంచ్, ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మిడి లక్ష్మారెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకట్ రెడ్డి, శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మానవత్వ దృక్పథంతో బీరప్ప కుటుంబాన్ని తగు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.

పచ్చిరొట్టె విత్తనాలు 90శాతం సబ్సిడీతో సరిపడా సరఫరా చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

తొలకరి వర్షాలు మొదలైన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి జీవ ఎరువులైన పచ్చిరొట్టె విత్తనాలైన జీలుగు, జనుము, పిల్లి పెసర ను రైతులకు 90 శాతం సబ్సిడీపై సరిపడా పంపిణీ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వానాకాలం సీజన్ రావడంతో పచ్చిరొట్టె విత్తనాలు వేసేందుకు రైతులు చొరవచూపిస్తున్నారు. పీఏసీఎస్ ద్వారా విత్తనాలు సరఫరా చేసినా 25శాతం మాత్రమే రావడంతో చాలామంది రైతులు విత్తనాలు అందక వెనుదిరగాల్సి వస్తుందన్నారు. రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారాన్ని ధ్వంసం చేస్తున్న తరుణంలో జీలుగు విత్తనాలు వ్యవసాయ అధికారులు క్షేత్ర పరిశీలన చేసి రైతులకు సరిపడా అందివ్వాలన్నారు. పచ్చి రొట్ట విత్తనాలు నాటు వేయడానికి 40 రోజుల ముందే అందించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, పులి భిక్షం, బోళ్ళ వెంకటేశం, ఎర్ర కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్నకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-రామన్నపేట

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య తెలిపారు. స్థానిక మండల కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్త ఇండియా కూటమిలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నకు మద్దతునిస్తుందని పట్టబద్రులైన ఓటర్లు మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మతం పేరుతో మనుషుల మధ్య వైషమ్యాలు సృష్టిస్తూ మతోన్మాదాన్ని పెంచుతున్న బిజేపికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణ చట్టం తేవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలో ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకు రావాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేషన్ ఫీజుల నియంత్రణ కోసం విద్యార్థి,యువజన, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులో నియంత్రణ కోసం చట్టం చేయాలని, చట్టం అమలు కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తీర్మానంచేసినట్టు తెలిపారు. ఫీజుల నియంత్రణ కోసం చట్టం తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినా ఇప్పటివరకు ఎలాంటి చొరవ తీసుకో లేదన్నారు. దేశంలోనే బెస్ట్ ఫీజు నియంత్రణ చట్టం తమిళనాడు, కేరళ ,రాజస్థాన్ అమలోఉన్నాయన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ప్రవేట్ విద్యాసంస్థల్లో 25శాతం సీట్లను ఇవ్వాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి పర్మిషన్ లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ ,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఇన్‌చార్జి భాస్కర్ నాయక్ ,బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాందేవ్ యాదవ్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అభిలాష్ ,ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు భూక్యా సంతోష్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్లరాహుల్, శివ, మహేష్, రాంబాబు, వరుణ్ పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించండి

- చింతల వెంకటేష్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి కావాలా ప్రభు త్వానికి డబ్బా కొట్టె వ్యక్తి కావాలా, విద్యా వంతుడు ప్రభుత్వాన్నిప్రశ్నించే, గొంతుక కావాలా, ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం పట్ట భద్రులకు ఎంతైనా ఉందని అన్నారు.కాంగ్రెస్ గవర్నమెంట్ ఫెల్యూర్ గవర్నమెంట్ అని, ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఏర్పడి 6నెలలు కావడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం లో కరెంట్ కోతలు రైతుల కన్నీళ్లు చూడడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలు వడగానే రాష్ట్రం లో కీలక పరిణామాలు చోటు చేసు కుంటాయని అతి కొద్ది కాలం లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని , రాష్ట్ర ప్రజలందరూ కెసిఆర్ నే కోరుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడం తో పాటు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నప్రయివేట్, ఇంటర్,డిగ్రీ కళాశాల, స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడం కానీ, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడం లో,రాకేష్ రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తాడని అన్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే పట్టభద్రులు ఆలోచించి సీరియల్ నంబర్ 3,పై,1వ (మొదటి)ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ ఇబ్రహీం మాట్లాడుతూ స్నేహ శీలి, విద్య వంతుడు, ప్రశ్నించే గొంతుక, బిట్స్ పిలాని లో గోల్డ్ మెడల్ సాధించిన వ్యక్తి రాకేష్ రెడ్డి అని కొనియాడారు. ఆపదలో విద్యా ర్థులనుసామాన్య ప్రజలను, సైతం ఆదుకున్న ఆపద్బాం ధవుడు అని అటువంటి మేధావి ని పట్ట భద్రులందరు గుర్తించి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజ నేయులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శి లు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అమరేందర్, కొలుపుల అమరేందర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సురేష్ , మైనారిటీ నాయకులు,బబ్లులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన ఆలేరు ఎన్‌సీసీ విద్యార్థులు



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఈనెల 14వ తేదీ నుండి 12 రోజులపాటు హైదరాబాద్ మేడ్చల్ సిఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' జాతీయ క్యాంపులో, ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులను, పాఠశాల ఆవరణలో శనివారం ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్సీసీ లో శారీరక ధృఢత్వం కోసమే కాక మానసిక వికాసానికి తోడ్పడే విధంగా శిబిరాలు ఉండడం విద్యార్థులకు భావి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ జాతీయ క్యాంపు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' ద్వారా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను కలుసుకొని, వారి వారి సంస్కృతులు తెలుసుకోవడం తద్వారా జాతీయ సమైక్యతకు తోడ్పడతారని అన్నారు. ఈ జాతీయ క్యాంపులో సర్టిఫికెట్లు పొందడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని అవి సాధించడం వల్ల భవిష్యత్తు చదువుకు తోడ్పడతాయని అన్నారు. సర్టిఫికెట్లు పొందిన మంతపురి జయశ్రీ, కోనపురం వైష్ణవి, కొరుటూరు వైష్ణవిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

- నామినేటెడ్ పదవుల్లో న్యాయం చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- సీఎం ను కలిసి సన్మానించిన బర్రె జహంగీర్



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు రాష్ట్రంలో ఉన్న మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత తక్కువగా ఉందని మాదిగల ప్రతినిధులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం కలిసి కోరారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మాదిగలను గుర్తించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగలకు ప్రాధాన్యత పెరుగుతుందని భావించామన్నారు. ఆ దిశగా పదవులు కేటాయించడంలో మాదిగలకు మాదిగలో ఉన్న పెద్ద కులాల వారే అణగతొక్కుతున్నారని, రాజకీయంగా న్యాయం జరుగుతలేదన్నారు. ఇకనైనా మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన నేతలకు నామినేటెడ్‌తో పాటు రాజకీయంగా వారికి సరైన ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ రానున్న నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు కీలకమైన పదవులు ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భువనగిరిలో ఇటీవల జరిగిన పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుపై ఆరా తీశారు. భువనగిరిలో ఎలాంటి అభివృద్ధి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి పరిష్కారించుకోవాలని, భువనగిరి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు జహంగీర్ తెలిపారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఈరపాక నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ కనకటి రామకృష్ణకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా అందుకున్న మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కనకటి యాదయ్య అండాలు కుమారుడు డాక్టర్ కనకటి రామకృష్ణను శనివారం పలువురు సాహితీవేత్తలు అభినందించారు. నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలుగు శాఖ అధ్యక్షులు డా తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ధర్మకేతనం కళాపీఠం అధ్యక్షులు ప్రముఖ కవి రఘువీర్ ప్రతాప్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా అభ్యుదయ సాహిత్యాన్ని సునిశిత దృష్టితో లోతుగా పరిశీలించిన రామకృష్ణను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. తెలుగు సాహిత్యంలో పరిశోధనలు విరివిగా రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ ఏండ్ల తరబడి ఎంతో కృషి చేసి డాక్టరేట్ సాధించడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో సిలువేరు కళాపీఠం అధ్యక్షులు సిలువేరు లింగమూర్తి, విశ్వం ఫౌండేషన్ అధ్యక్షులు దాసోజు శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, రవికుమార్, ప్రముఖ యోగాచార్యులు మాదగాని శంకరయ్య, సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, దేవదానం, అవధానం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



గాలివాన బీభత్సం

- విరిగిన విద్యుత్ స్తంభాలు, ఒరిగిన చెట్లు ఎగిరిపోయిన ఇంటి పై కప్పు రేకులు
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మండల వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఈదురు గాలి, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షం గ్రామాల్లో విధ్వంసం సృష్టించింది. ఈదురు గాలులకు ఆకుతో టబావితండా, కాండ్లకుంటతండా, పచ్చర్లబోడుతండా, సూరెపల్లి గ్రామాల్లో ఇంటి పై కప్పులు రేకులు లేసి నేలకొరిగాయి. దీంతో పలు రేకులు, పెంకటిల్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అలాగే గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక అంతర్గత, ప్రధాన రహదారులు చిన్నపాటి చెరువులను తలపించగా, వాగు, వంకలు పొంగిపొర్లాయి. దింతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి, సంబంధించిన అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో ఈదురు గాలులకు రహదా రులపై పెద్ద, పెద్ద చెట్లు విరిగిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, వాటిని తొలగింపు చర్యలను అధికారులు చేపట్టారు. ఈదురు గాలుల విధ్వంసానికి విద్యుత్ స్తంభాలు విరిగిపో వడంతో పలు గ్రామాల్లో సరఫరా నిలిచిపోయిందని ఏఈ ఆకుల హేమ సుందర్ కుమార్ తెలిపారు. సుమారు రూ. 2 లక్షల 30 వేలు నష్టం వాటిల్లిం దన్నారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ట్రాన్స్‌కో సిబ్బంది చర్యలు చేపట్టారు. ఎండలకు అల్లాడిన ప్రజలు ఈ భారీ వర్షానికి సేదతీరారు.

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైతులు సాగుకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు, ఇతరులు ఎవరైనా సరే నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి నల్లగొండ జిల్లా విత్తన విజిలెన్స్ బృందం సభ్యులు గౌస్, రాంబాబు హెచ్చరించారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం శ్రీ లక్ష్మీ నరసింహ , మన గ్రోమోర్ విత్తనాల ఎరువుల దుకాణాల్లో ఉమ్మడి నల్లగొండ విత్తన విజిలెన్స్ బృందం సభ్యులు గౌస్ ,రాంబాబు, ఆలేరు మండల వ్యవసాయాధికారి దీప్తితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విత్తనాల స్టాక్ రిజిష్టర్లు, విత్తన ప్యాకెట్ల పై గల వివరాలను పరిశీలించారు. ఎరువులు పురుగు మందుల, విత్తన విక్రయదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విత్తనాలను తప్పకుండా ఎంఆర్‌పి ధర మేరకు మాత్రమే అమ్మాలని , అంతకు మించి ఎక్కువగా అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తనాల ప్యాకెట్‌పై వివరాలను సరిచూసుకోవాలన్నారు. ఈ తనిఖీల్లో ఏఈఓ శివకుమార్, ఎరువుల దుకాణాల నిర్వాహకులు పడిగెల రాజేశ్వర్, సురేష్, రైతులు అంజనేయులు, తిరుపతి, రాములు, మల్లయ్య, గ్రోమోర్ సిబ్బంది పాల్గొన్నారు.

సాధాసీదాగా చౌటుప్పల్ మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన శనివారం సాధాసీదాగా నిర్వహించారు. చౌటుప్పల్ మండలంలో ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలకు సరైన సదుపాయాలు కలగడం లేదని వెంకటరెడ్డి అన్నారు. వర్షాకాలంలో రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులను తాడూరి వెంకటరెడ్డి కోరారు. ఎంపీటీసీలకు ఇదే చివరి సర్వసభ్య సమావేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సందీప్ కుమార్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీలు ,అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ రెవెన్యూ డివిజన్‌లో 11,626 పట్టభద్రుల ఓట్లు

- ఆర్డీఓ శ్రీరాములు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ రెవెన్యూ డివిజన్‌పరిధిలో 11,626 మంది పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని శనివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు.పురుషులు 8,063 , మహిళలు 3,563 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు.డివిజన్ పరిధిలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. దేవరకొండ లో 4 ,గుండ్లపల్లి (దిండి), గుర్రంపోడు, చింతపల్లి మండలాల్లో రెండుచొప్పున, కొండమల్లేపల్లి, చందంపేట, నేరేడుగొమ్ము పీఏపల్లి, గుడిపల్లి మండలాల్లో ఒక్కొక్క పోలింగ్‌కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

పట్టభద్రుల్లో రాకేశ్‌రెడ్డే మెరుగైన అభ్యర్థి

- రేవంత్‌రెడ్డి ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చూపించాలి
- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న వారిలో బీఆర్‌ఎస్‌కు చెందిన రాకేష్‌రెడ్డే మెరుగైన అభ్యర్థి అని మాజీమంత్రి, శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు శనివారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాలు, సువెన్ కంపెనీలలో పట్టభద్రులైన ఓటర్లను కలిసి ఆయన ఓటు అభ్యర్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు విజ్ఞానంతో కూడిన మంచి అభ్యర్థిని గెలిపించుకుని చైతన్యాన్ని నిరూపించాలని పిలుపునిచ్చారు.బీఆర్‌ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వచ్చిన ఉద్యోగాలను తామే ఇచ్చామన్న కాంగ్రెస్ మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. అసలు అధికారం చేపట్టిన నాటి నుంచి రేవంత్‌రెడ్డి ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చూపించాలని ప్రశ్నించారు.ఉద్యోగాలిచ్చామని నిస్సిగ్గుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు.అసంబద్ధ నిబంధనలు పెట్టి ఇచ్చిన హామీలు ఎగ్గొట్టాలని చూస్తున్నారని తెలిపారు. 90 శాతం దొడ్డు వడ్లు పండుతుంటే సన్నవడ్లకే బోనస్ అనడం హాస్యాస్పదమన్నారు. సన్నవడ్లకు బయట బోనస్ కంటే ఎక్కువధర పలుకుతుంటే ప్రభుత్వానికి ఎలా అమ్ముతారన్నారు. ఒక్క రూపాయి బోనస్ ఇచ్చే ఉద్దేశం లేక కాంగ్రెస్ దొంగ డ్రామాలకు పాల్పడుతుందని ఎద్దేవా చేశారు. మేము బోనస్ ఇస్తామన్నా రావట్లేదని రైతులపై నెపం పెట్టాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ ఒక్కొక్క హామీలు తేలిపోతున్నాయని.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మాయమాటలు నమ్మారు కాని ఇప్పుడు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. రాకేష్ రెడ్డిని గెలిపించి ప్రభుత్వం పై ఉన్న నిరసనను ప్రజలు తెలియజేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణను ఆంధ్రాలో కలపాలని కొందరు పిచ్చికలలు కంటున్నారని.. వారి కలలు ఎప్పటికి నిజంకావన్నారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమంగా ఆవిర్భావ వేడుకలు చూడడానికి సోనియా మాత్రమే కాదు ఎవరైనా రావచ్చన్నారు. కానీ ప్రత్యేకంగా ఆహ్వానించి సన్మానిస్తామనడం కరెక్ట్ కాదన్నారు. మరోమారు మాయమాటలు నమ్మి కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ప్రశ్నించేగొంతుకే ఉండదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ట్రైకార్ మాజీ చైర్మెన్ రామచందర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, నాయకులు మరిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, తాహెర్‌పాషా, సుంకరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని బంజారాభవనంలో ప్రయివేట్ పాఠశాలలు, కళాశాల ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ,పట్ట భద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్‌పార్టీదేనన్నారు.గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో మల్లన్న ఒంటరిగా పోటీ చేసి లక్షా అరవై వేలపై చిలుకు ఓట్లు సంపాదించి, బీఆర్‌ఎస్ అభ్యర్థిని గడగడలాడించిన తీన్మార్ మల్లన్నకు మరోసారి ఓటేసి గెలిపించాలన్నారు. ప్రస్తుత ఎన్నికలలో వారికి మన కాంగ్రెస్ కుటుంబం అండగా ఉందన్నారు.ఉద్యోగ ,ఉపాధ్యాయ, విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పట్టువదలని విక్రమార్కుడు తీన్మార్ మల్లన్న అన్నారు.తీన్మార్ మల్లన్న సాధారణ కుటుంబంలో పుట్టి స్వయంకృషితో ఎదిగి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్న పట్టభద్రుడన్నారు.ఉద్యోగ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఎంప్లాయి ఫ్రెండ్లీ విధానం దేశానికే గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి,పట్టణ అధ్యక్షులు యూనిస్, మాజీ సర్పంచ్ పున్నా వెంకటేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్,రుక్మారెడ్డి,పాపానాయక్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

అదేవిధంగా వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే బాలునాయక్ కోరారు. పట్టణ కేంద్రంలోని మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి గ్రంథాలయంలో నిరుద్యోగులను, గ్రాడ్యుయేట్స్‌ను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్‌గౌడ్ ,సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, కుర్ర రామ్‌సింగ్, పొన్నబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కేంద్రాల వారీగా మెటీరియల్ సిద్ధం

- ఎన్నికల నిర్వహణకు 340 మంది
- పోలింగ్ మెటీరియల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక సమర్థవంతంగా నిర్వహించేందుకు మెటీరియల్‌ను సిద్ధంగా ఉంచామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ పోలింగ్ మెటీరియల్, ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిషప్షన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సీ హెచ్.ప్రియాంకతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికకు 340 మంది సిబ్బందిని నియమించానని, 16 రూట్ల వారీగా 71 కేంద్రాల్లో నేడు పోలీస్ బందోబస్తు నడుమవాహనాల్లో నియమించిన పోలింగ్ సిబ్బంది పోలింగ్‌కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు.నాలుగు నియోజకవర్గాల్లోని 71 కేంద్రాల్లో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.ముఖ్యంగా 19 సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచాని అన్ని చోట్లా వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం మీటింగ్‌హాల్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అప్పారావు,డీఎస్‌ఓ మోహన్‌బాబు,ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏఓ సుదర్శన్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 48 గంటల ముందు ప్రచారాలు నిషేధం

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతుకే.జెండగే



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఎంఎల్.సి పట్టభద్రుల ఉప ఎన్నికలో పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించడం నిషేదమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికకు ఈనెల 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఓటర్లను ఆకర్షించడం వంటివి చేయరాదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేసినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్యా శిక్షార్హులవుతారని వెల్లడించారు. అందువలన శాసనమండలి ఉప ఎన్నికలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు 1951 ప్రజాప్రతినిధ్య చట్టంలోని 126వ సెక్షన్‌ను తు.చ. తప్పకుండా పాటించి పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారాలు నిర్వహించవద్దని తెలిపారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

నల్గొండ, ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి కోరారు. సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో తిప్పర్తిమండలంలోని దుప్పలపల్లి అంతయ్య గూడెం గ్రామపంచాయతీలో పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర పార్టీ నిర్ణయించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఇండియాకుటంలో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పట్టభద్రులందరూ ఇండియా కూటమి అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్, జంజిరాల ఉమా, కన్నెబోయిన సైదులు, మహేష్, నందిని, మైల శ్రీను, నకిరెకంటి శివ, తిరుమల మధు, శంకర్, వెంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : నల్లగొండ, ఖమ్మం ,వరంగల్ ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు ఓటు వేసి గెలిపించాలని శనివారం చిట్యాల లో పట్టభద్రుల ఓట్లను అభ్యర్థించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్‌ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు కందాటి పాపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చిట్యాల పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య, కౌన్సిలర్ లు రెమిడాల లింగస్వామి,బెల్లి సత్తయ్య కాంగ్రెస్ నాయకులు ఎర్పుల పరమేష్ ,రెమిడాల మధు, బొబ్బలి రాంరెడ్డి సిలివేరు శేఖర్ బూర్గు కృష్ణయ్య, శ్రవణ్ రెడ్డి,అమరోజు, నాగంపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ పట్టాభద్రులను కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వంద రోజుల పాలనలోనే ముప్పై వేల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. పట్టభద్రులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుంది అని ఆలోచించాలి అన్నారు. తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా ఉ%శీ%టారని అన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు నిరుద్యోగ యువత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కేతపల్లి : నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు బ్యాలెట్ లోని సీరియల్ నెంబర్ 2 లో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఏళ్ల అశోక్ రెడ్డి మండల నాయకులు వీరబోయిన సౌడయ్య డివైఎఫ్ఐ నాయకులు అవ్వారి కిరణ్ కుమార్ నాయకులు బండమీది అంజయ్య చెరువుపల్లి లింగయ్య పాల్గొన్నారు.

ఈదురు గాలులకు ఇండ్లు ధ్వంసం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



శుక్రవారం రాత్రి వచ్చిన ఈదురు గాలులకు గాలులకు మండలంలోని ధర్మారెడ్డిపల్లిలో రెండు ఇండ్లకు రేకులు లేచిపోయాయి. 15 రేకుల ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. విషయం తెలుసుకున్న శనివారం తహసీల్దారు శ్రీకాంత్ రెడ్డి ,మండల రెవెన్యూ అధికారి గుత్తా వెంకట్ రెడ్డితో కలిసి దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. పూర్తి వివరాలతో కూడిన నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే పనిలో పడ్డారు.

చదువు చెప్పిన గురువు కుటుంబానికి బాసటగా నిలచిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-సూర్యాపేట

ఎందరో విద్యార్థులకు చదువు చెప్పిన ఉపాధ్యాయుని కుటుంబం ఇబ్బందులతో ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఆర్‌బీవీఆర్ పాఠశాల 1995-96 సంవత్సరం విద్యార్థులు తమ బ్యాచ్ వాట్సాప్ గ్రూప్ ద్వారా కుటుంబఖర్చుల కింద వసూలైన రూ.1.38 లక్షలను వారి కుటుంబ సభ్యులకు అందించి గురువు కుటుంబానికి బాసటగా నిలిచారు.శనివారం చివ్వెంల మండలకేంద్రంలోని వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఎల్క శేఖర్‌రెడ్డి ఆత్మీయ సంతాపసభలో విద్యార్థులు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.పట్టణంలోని రాజాబహుదూర్ వెంకట్‌రామిరెడ్డి పాఠశాలలో మ్యాథ్స్ టీచరుగా పని చేసి అనారోగ్య కాంణాల వల్ల ఈనెల 14న మృతి చెందిన శేఖర్‌రెడ్డి లేని లోటు తీరనిదని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి,కౌన్సిలర్ జహీర్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్,నందకిషోర్, ఎం.డి.షరీఫ్,ఎండి.రహీమ్,ఈగసంతోష్,అశోక్‌రెడ్డి,విజయలక్ష్మి,కవిత,దీప, కె.రవి, పంచాయతీరాజ్, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డి,ఫయామ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ జోరుగా మద్యం అమ్మకాలు

- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-భువనగిరి రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం 4 గంటల నుండి ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వము ఎన్నికల నిబంధనల మేరకు వైన్ షాపులను బంద్ చేయించారు. వైన్ షాపులు అయితే బంధు జరిగాయి కానీ మద్యం మాత్రం విచ్చలవిడిగా దొరుకుతుంది. బెల్ట్ దందా మాత్రం యథేచ్ఛగా సాగుతుంది. మద్యాన్ని నియంత్రించాల్సిన అధికారులు ఎవ్వరు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణ సమయాల్లో బెల్ట్ షాపులను వైన్స్ యాజమాన్యం కనుసన్నలలో అనధికారికంగా నడిపిస్తున్న సంగతి తెలిసిందే. మరి ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చినా ఇంత ధైర్యంగా బెల్ట్ దందా కొనసాగడానికి కారణం ఏమిటో ఎవ్వరికీ అర్థం కావడం లేదని అంటున్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నప్పుడు అన్ని రకాల కార్యకలాపాలు ఎన్నికల సంఘం నియంత్రణలోకి వస్తాయి. అలాంటప్పుడు ఈ బెల్ట్ దందాకు మాత్రం ఇంత స్వేచ్ఛ ఎలా వచ్చిందని అనుకుంటున్నారు. బెల్ట్ షాపులకు, దాబాలకు సరఫరా అవుతున్న మద్యంపై ఎందుకు ఫోకస్ చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. చట్ట విరుద్ధంగా వందలాది కాటన్ల మద్యం, బీర్లు మారుమూల ప్రాంతాలకు సైతం తరలి వెళుతుంటే నిఘా నేత్రాల చూపు మందగించిందా అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ దుకాణాల యాజమాన్యం కనుసన్నల్లోనే విచ్చలవిడిగా మద్యం దందా జరుగుతుంటే ఎన్నికల కోడ్ వర్తించదా? లేక ఎలక్షన్ కమిషన్ కూడా అక్రమ మద్యాన్ని కంట్రోల్ చేయలేక పోతుందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు అనగానే మొదటగా గుర్తుచ్చేది మద్యం, తర్వాత మనీ, మద్యం లేకుండా ఎన్నికలు జరగవని అందరికీ తెలిసిందే. మరి అంతగా ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం అడ్డూ అదుపూ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ షాపుల నుండి బెల్ట్ షాపులకు, దాబాలకు తరలిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా అమ్మకాలు జరుపుతుంటే ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులకు తెలియదా లేక మామూలు(ళ్ల) సమయంలో లాగే ఎన్నికల కోడ్ ఉన్నా వైన్స్ యాజమాన్యాలకు సహకరిస్తున్నారా? అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను కంట్రోల్ చేసే ఎన్నికల కమిషన్,బెల్ట్ షాపులను నియంత్రించలేక పోతుందా? అనేది ప్రశ్నగా మారింది. ఈ బెల్ట్ షాప్ లలో డాబాలలో ఎమ్మార్పీ ధర అంటే క్వార్టర్ కి రూ.20 నుండి రూ.40,బీరుకు రూ.10 నుండి రూ.20 అదనంగా గుంజుతూ అధిక దోపిడికి పాల్పడుతున్నారు. పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ పూర్తి స్థాయిలో దృష్టి సారించి, బెల్ట్ షాపుల బెండు తీసి, అక్రమంగా బెల్ట్ దందా చేసే వారిపై పెద్ద ఎత్తున మద్యాన్ని తరలించిన వైన్స్ యాజమాన్యాలపై కఠినచర్యలు తీసుకొని, ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రశీదు తప్పనిసరి

నవతెలంగాణ-చింతపల్లి



పత్తి విత్తనాలు రైతు కొనుగోలు చేసినప్పుడు, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, ఏఈఓలు మాధురినర్సింహ అన్నారు.శనివారం వారి చింతపల్లి మండలంలోని కుర్మపల్లి, వింజమూరు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు.డీలర్ల దగ్గర ఫర్టిలైజర్ యజమాని వద్ద రైతులు ఎమ్మార్పీ ధరలకే కొనుగోలు చేయాలని, అధికధరలకు కొనుగోలు చేయొద్దన్నారు.ఎవరైనా అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కురంపల్లి రైతులు, వింజమూరు రైతులు పాల్గొన్నారు.

గుట్టలో వేసవి రద్దీ

- భక్త జన సంద్రంగా యాదాద్రి
- నిత్య ఆదాయం రూ.62లక్షలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వేసవి సేలవులతో పాటు రెండవ శనివారం సేలవు దినం కావడంతో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి దేవాలయం భక్త జన సంద్రంగా మారింది. ఉదయం నుండే భక్తులు క్యూ లైన్లలో కిక్కిరిసి పోయారు. దర్మదర్శనంకు సుమారు 4 గంటల సమయం పట్టగా శీఘ్రదర్శనంకు గంట నుండి రెండు గంటల సమయం పట్టింది. ప్రసాదాల విక్రయం దగ్గర రద్దీకనిపించింది. భారీ సంఖ్యలో వహనాలు తరలి రావడంతో రద్దీ ఏర్పడింది. కొండ పైన వాహనాలతో గందరగోళం ఏర్పడింది. శనివారం ఒక్క రోజే భక్తుల నుండి 62,55,860 ఆదాయం సమకూరింది. ప్రధాన బుకింగ్ 2,95,250 కైంకార్యములు 6401, సుప్రభాతం 16,000 బ్రేక్ దర్శనం 5,90,400 వ్రతాలు 2,28,800, శాశ్వత పూజలు 42,500, వాహన పూజలు 22,200, విఐపి దర్శనం 16,20,000 ప్రచారశాఖ 42,100 పాతగుట్ట 56,620 కొండపైకి వాహన ప్రవేశం 9,00,000 యాదఋషి నిలయం 2,55,954 సువర్ణ పుష్పార్చన 1,05,516 శివాలయం 14,400 పుష్కరిణీ 1900 ప్రసాదవిక్రయం 19,15,350 కళ్యాణ కట్ట 1,02,500 ఆలయ పునరుద్ధణ నిధి 15,500 లాకర్స్ 440 అన్నదానం 24,029 సమకూరింది.

విరాళం అందజేత

యాదాద్రి ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న సంగీత మండపం నిర్మాణానికి రూ. 10 లక్షల విరళాన్ని చెక్ రూపంలో అధికారులకు హైదరాబాద్ నారాయణగూడకు చెందిన పి.నవనీత్ రెడ్డి దంపతులు అందజేశారు. కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు.

నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వాహనదారులు పోలీసులు సూచించిన నియమ నిబంధనలు పాటించకుంటే కఠినచర్యలు ఉంటాయని ఎస్ఐ రామ్మూర్తి అన్నారు.శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్స్, లైసెన్స్ లేకుండా నడుపుతున్న 18 వాహనాల పైన కేసులు నమోదు చేశామన్నారు. మైనర్లు వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని ఇలాంటివారు చోరీలకు పాల్పడుతున్నారని నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపడం చట్టరీత్యా నేరమన్నారు.ఎక్కువమంది మైనర్లు బహనదారులు నెంబర్లుప్లేట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని, తల్లిదండ్రులు ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇస్తే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం తల్లిదండ్రులు శిక్షకు అర్హులన్నారు. జాతీయ రహదారిపై ఎలాంటి భారీ వాహనాలను నిలపరాదని, ప్రతి వాహనదారుడు పోలీసులు సూచించిన ట్రాఫిక్ నియమనిబంధనలు తప్పనిసరి పాటించాలన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

ఆదివారం | మే 26. 2024 | www.navatelangana.com

విశ్వకర్మ లెజెండ్ అవార్డుకు పెందోట సోము ఎంపిక

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ హైదరాబాద్ ఎనిమిదో వార్షికోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాజ అభివృద్ధి కోసం కృషిచేసిన విశ్వకర్మ లకు విశ్వకర్మ లెజెండ్రీ అవార్డ్స్ ను 2024 గాను తెలంగాణ నార్కట్ పల్లి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వ్యవస్థాపకులు సోమయ్య ఎంపికయ్యారు. ఈనెల 26న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో లెజెండ్రీ అవార్డ్స్ ను పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ వేలు ఆనందాచారి చేతుల మీదుగా ప్రదానం చేస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాథుల పుష్పగిరి తెలిపారు. ఈ సందర్భంగా పెందోట సోము మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజ శ్రేయస్సుకు తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ విశ్వకర్మ లెజెండ్ అవార్డ్స్ ఇవ్వడం పట్ల యాజమాన్యానికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని డీసీసీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం మండలంలోని వంకమామిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విషయాల పట్ల సమగ్రంగా అవగాహనతో పాటు సమస్యలను పరిష్కరించే నేర్పరితనం ఆయనకుందని, మండలిలో అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడే ప్రతిభ గల వ్యక్తి అని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ సామ మోహన్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ కృష్ణ,సర్పంచ్ బొడిగే శంకరయ్య,ఉపసర్పంచ్ జింక జంగయ్య ,యువ నాయకులు మచ్చ శ్రీనివాస్ మచ్చ నరసింహ్మా దుర్గయ్య పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులూ కల్పించాలి

- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ - భువనగిరి అర్బన్



వచ్చే జూన్ 9 న గ్రూప్-1 పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గ్రూప్ -1 పరీక్షకు కావాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్రతో కలిసి సంబంధిత శాఖల సమన్వయ సమావేశంలో సమీక్షించారు. పట్టణంలోని 9 పరీక్షా కేంద్రాలలో మదర్ థెరిసా హైస్కూల్, మాంటెస్సోరీ హైస్కూల్, దివ్యబాల విద్యాలయం హైస్కూలు, వెన్నెల ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భువనగిరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, పెంటజీ నగర్‌లోని ఎస్ఎల్ఎన్ ఎస్ కళాశాల , పహడీనగర్‌లోని శ్రీ నవభారత్ డిగ్రీ, పిజి కాలేజీ, జాగృతి డిగ్రీ, పీజీ కాలేజీ కేంద్రాలలో పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. మొత్తం 3349 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలియచేస్తూ, పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన అన్ని వసతులను కల్పించాలన్నారు, గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రూట్ల ఏర్పాటుతో ఒక రూటులో 5 సెంటర్లు, ఇంకొక రూట్ లో 4 సెంటర్లు ఉంటాయని, పది మంది అబ్జర్వర్లను, 9 మంది డిపార్టుమెంటల్ ఆఫీసర్లను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను, 39 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించనున్నట్టు తెలిపారు. వీరందరికి రీజనల్ కోఆర్డినేటరు, జిల్లా నోడల్ అధికారి, పోలీసు నోడల్ అధికార్ల సమన్వయంతో ట్రెనింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్ పరీక్షా కేంద్రాలలో ఏమైనా పనులుంటే ఈనెల 31 లోగా పూర్తి చేసుకోవాలని, బందోబస్తు దృష్ట్యా పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉన్న భవనాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏర్పాటు చేసిన 2 రూట్లలో ఎస్కార్ట్ పటిష్టంగా ఉండాలని, పరిక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజు మొత్తం జీరాక్సు సెంటర్లు మూసివేయాలని తెలిపారు. ఈసమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి ఆర్‌డీఓ అమరేందర్, ట్రాఫిక్ ఏసీపీ ఎం.ప్రభాకరరెడ్డి, ప్రొఫెసర్ బాలాజీ, మున్సిపల్ కమీషనర్ రామాంజులు రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా రవాణ అధికారి బి.సాయికృష్ణ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.వంశికృష్ణ, విద్యుత్ శాఖ డి.ఇ. శ్రీనివాసచారి, ఆర్.టి.సి. డివిజనల్ మేనేజరు శ్రీనివాసగౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, పరీక్షల విభాగం సూపరింటెండెంట్ పార్థసింహ్మారెడ్డి పాల్గొన్నారు.

పౌర సరఫరాల శాఖలో భారీ కుంభకోణం

- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ ఎస్ లకు గుణపాఠం చెప్పాలి
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణలో కాళేశ్వరం స్కామ్ తర్వాత అతి పెద్ద కుంభకోణం పౌరసరఫరాల శాఖలోనే జరిగిందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యద ర్శి, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. ఈ శాఖలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాం నుంచే సివిల్ సప్లయ్ శాఖ అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా అదే పరిస్థితి కొన సాగుతోందని ధ్వజమెత్తారు. వరంగల్, నల్లగొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం బండి సంజయ్ నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో సమావేశంలో మాట్లాడారు. రైతుల వద్ద ధాన్యం సేకరించి ఎఫ్సీఐకి అప్పగించేందుకు మధ్యవర్తిగా ఉండే ఈ శాఖ ఎందుకు నష్టాల్లో ఉందో ఇప్పటికీ అర్థం కావడం లేదన్నారు. రైస్ మిల్లర్ల అసోసియేషన్ లోని కొంతమంది నాయకుల్లో అక్రమార్కులు ఉన్నారని, వీరు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ నాయకులకు లంచాలు ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారన్నారు. రైస్ మిల్లర్ల నుంచి గతంలో పలువురు నాయకులకు ముడుపులు ముట్టాయని, దీనిపై విచారణ జరిపి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు కండ కావరం తలకెక్కిందని, అందుకే హిందూ దేవుళ్ల, అక్షింతలు, ప్రసాదాలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. ఆ పార్టీలకు ఎమ్మెల్సీ బైపోల్లో గుణ పాఠం చెప్పాలని, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మతప రమైన రిజర్వేష న్లు ఇస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఆలోచన మాకు లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని పడగొట్టే అవకాశం కాంగ్రెస్ వారు ఎవరికీ ఇవ్వరని, వారిలో వారే ప్రభుత్వాన్ని కూలదోసుకుంటారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేరని విమర్శించారు. అయినా కూడా పౌరసరఫరాల శాఖను చక్కదిద్దుతారన్న నమ్మకం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై ఉందని పేర్కొన్నారు. ఒకవేళ విఫలమైతే మాత్రం ప్రజల నుండి విమర్శలు తప్పవని హెచ్చరించారు. లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత ఏ కాంగ్రెస్ నాయకుడిని ప్రజలు రోడ్లపై తిగనిచ్చే పరిస్థితి ఉండదని చెప్పారు. ఆరు గ్యారెంటీల సంగతి ఏంటని ప్రజలు నిలదీస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, నల్లగొండ బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర నాయకులు మాధగొని శ్రీనివాస్ గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రసవాలు,కాన్పులు జరగాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో కాన్పులు జరగాలని, అందుకు, ఆరోగ్య వైద్య సిబ్బంది కృషి చేయాలని, జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్, గర్భిణుల విభాగాధిపతి,స్త్రీల వైద్య నిపుణులు, ప్రజారోగ్య ప్రోగ్రామ్ అధికారులకు నిర్వహిం చిన సమీక్షా సమావేశం లో ఆయన మాట్లా డారు.ప్రతి గర్భిణీ ప్రభు త్వాస్పత్రిలో ప్రసవించాలని, ఇక్కడ గర్భిణీ ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని సాధారణ ప్రసవాలు ప్రోత్సహించి నిపుణులైన డాక్టర్లచే నిర్వహిస్తారని, అందువల్ల ఇక్కడే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైతే వారికి ఆపరేషన్ చేసి కాన్పులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతిగర్భిణీని ప్రోత్సహించి ప్రభుత్వాస్పత్రులకు తీసుకెళ్లాలన్నారు.ప్రయివేట్ ఆస్పత్రుల్లో అవసరం లేకున్నా సిజేరియన్ సెక్షన్ డెలివరీలు చేస్తారన్నారు.గర్భిణులకు ముస్ముందు వారికి అనారోగ్య పరిస్థితులు ఎదురవుతాయని దీంతో ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. ప్రయివేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు మధ్యవర్తులను నియమిం చుకొని ప్రభుత్వాస్పత్రుల్లో చేరిన గర్భిణులను తమ ఆస్పత్రులకు తరలిస్తున్నారని, రుజువైనట్టయితే ప్రయివేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లాలోని ప్రయివేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్ కాన్పులపై ప్రతి సిజేరియన్ సెక్షన్ డెలివరీని క్షుణ్ణంగా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. కావాలని సిజేరియన్ సెక్షన్ డెలివరీలు చేసిన, నిబంధనలు ఉల్లంఘించిన ఆస్పత్రులకు నోటీసులిచ్చి వివరణ కోరుతామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ అనునయి, గర్భిణుల వైద్య విభాగాధిపతి ప్రొఫెసర్ ఆదిసుజాత, మాతా శిశు సంక్షేమ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జయశ్యామసుందర్, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి, డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డీఎంహెచ్ఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బిల్ కలెక్టర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేస్తున్న బిల్‌కలెక్టర్ల సమస్యలను జీవో నెంబర్ 11 ప్రకారం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో పట్టణంలోని డీఈ కార్యాలయం నందు బిల్‌కలెక్టర్లతో కలిసి డీఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌లో బిల్‌కలెక్టర్లు 25 ఏండ్లుగా పనిచేస్తున్నారని వీరికి ప్రభుత్వమిచ్చే వేతనం చాలీచాలక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు.వెంటనే ప్రభుత్వం జీవో నెంబర్ 11 ప్రకారం కనీసవేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈనెల 28వ తేదీన నల్లగొండ జిల్లాలో ఎస్ఈ కి కూడా వినతిపత్రం అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బిజిలి లింగయ్య, బిల్‌కలెక్టర్ల సంఘం నాయకులు టి.లక్ష్మయ్య, ఎం.పర్వత్‌రెడ్డి, బి.వెంకటమ్మ, కలీంబాబా, నగేశ్, జగన్, ప్రవీణ్, వెంకటయ్య దివ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు క్యాజువల్ సెలవు మంజూరు

- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



రాష్ట్ర శాసనమండలి ఎన్నికలలో బోనఫైడ్ ఓటర్లుగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగానికి ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు మేరకు ప్రత్యేక క్యాజువల్ సెలవు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాల్లోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోలింగ్ రోజున ప్రత్యేక క్యాజువల్ సెలవు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.27న పోలింగ్ ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఉంటుందని తెలిపారు. నెగోషియబుల్‌ఇంస్ట్రుమెంట్ యాక్ట్ ప్రకారం పోలింగ్‌రోజున ప్రయివేట్‌సంస్థలకు సెలవు ఇచ్చే అవకాశం లేకపోవడంతో డ్యూటీ షిఫ్టులలో మార్పులు చేయాలని పేర్కొన్నారు.

రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం

- 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం
- తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి



రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఐదు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్‌వి హోటల్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లపాటు కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్ర నష్టపోయిందన్నారు. కాళేశ్వరంలో నీళ్ల లేక రైతులు పంటలు వేసే పరిస్థితి లేదన్నారు. ఆగస్టులో రైతులకు రెండు లక్షల రుణమాఫీ సీఎం రేవంత్ రెడ్డి చేస్తారని చెప్పారన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో సఫలీకృతం అయ్యామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో ఐదు నెరవేర్చామన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పలుగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ టాపింగ్ చేసి వ్యక్తిగత జీవితాలలో తొంగి చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషిచేసిన వ్యక్తులలో తీన్మార్ మల్లన్న ఒకరు అన్నారు. మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్‌చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ డెలికేట్ రవికుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు డి రాములు కుక్కదూవ్వ సోమయ్య, బర్రె నరేష్, గుర్రాల శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిత్రపక్షాల అభ్యర్థి తీన్మార్‌మల్లన్నకు పట్టభద్రులు ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్ కోరారు.శనివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఇండియా కూటమిలో భాగంగా బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నామని తెలిపారు.పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్న నిలుస్తారని చెప్పారు.నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో పోరాడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి కృషి చేస్తారని చెప్పారు.పట్టభద్రులు ఆయనకు మొదటిప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వీరేపల్లివెంకటేశ్వర్లు, రవినాయక్, డా.మల్లు గౌతమ్‌రెడ్డి, భావండ్లపాండు, అయ్యూబ్, గుంటోజువీరాచారి, రామారావు, వెంకట్‌రెడ్డి, భాషా తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్:నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల తెలిపారు. శనివారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిరుద్యోగ సమస్య ఏర్పడిందన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రానుందన్నారు. బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు యువకులను మోసం చేసి అధికారంలోకి వచ్చాయన్నారు. కేంద్రంలోనీ ఎన్డీఏ ప్రభుత్వం పదేళ్లలో నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీపార్టీలకు నిరుద్యోగులు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, నాయకులు లగిశెట్టి శ్రీనివాసులు, కక్కిరేణి రామస్వామి, జగన్ పాల్గొన్నారు.

పూజరి సత్యనారాయణను గెలిపించండి

నవతెలంగాణ-సూర్యాపేట

నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా జాతీయ మానవ హక్కుల కమిటీ సభ్యులు బలపరిచిన రిటైర్డ్ ఎంఈఓ పూజరి సత్యనారాయణకు ఓటేసి గెలిపించాలని నేషనల్ హ్యూమన్ రైట్ కమిటీ సూర్యాపేట ఇన్‌చార్జి వెన్నమల్ల అంజయ్య కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా నిరుద్యోగుల అభివృద్ధి కోసం పాటుపడుతున్న పూజరి సత్యనారాయణకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పర్వతం కోటాచారి, పట్టణ ప్రెసిడెంట్ బొల్లెద్దు శ్యాం ప్రసాద్, కలమ్మ, నర్సింహా, విజయరాణి, మణి తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారంచౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయ పరిస్థితులు నిరుద్యోగుల పక్షాన నిలబడడం కోసం మన ప్రాంత అస్తిత్వాన్ని కాపాడు కోవడం కోసంబీఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దల సభలో చిల్లరగాళ్లకు స్థానం ఇవ్వొద్దని వాటి గౌరవాలను కాపాడుకోవాలని అటువంటి వ్యక్తులకి ఈ ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ఉన్నత విద్యావంతుడు రాజేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల శంకరయ్య కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ భాతరాజు యాదయ్య లింగస్వామి తూర్పుంటి యాదయ్య గణేషు విజయ్ మల్లం రాములు చెన్నగోని వెంకటేశం ఢిల్లీ వెంకట్ రెడ్డి చేవెళ్ల నాగరాజు సతీష్ చారి మైలారం వెంకటేశం పల్చం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ -రామన్నపేట



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో ప్రత్యేకంగా కాంగ్రెస్, వామపక్షాలు కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పై బీఆర్ఎస్ హయాంలో పెట్టిన అన్ని కేసులు అక్రమ కేసులేనని ఆరోపించారు. రాష్ట్రంలోని అనేక సమస్యలపై తీన్మార్ మల్లన్నకు అవగాహన ఉందని, పట్టభద్రుల సమస్యలపై కూడా ఉద్యమించారని తెలిపారు. .ఆ పార్టీ నాయకులు బాలగోని మల్లయ్య మాట్లాడుతూ వామపక్షాలుగా మేము తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతును ఇస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, బత్తుల కృష్ణ గౌడ్, జెల్లా వెంకటేశ్, గుత్తా నరసింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, మేడి రవిచంద్ర, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, ఎండి అక్రమ్, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, రామిణి రమేష్, సేవాదళ్ అధ్యక్షులు మోటే రమేష్, సాల్వేర్ లింగం, మీర్జా అస్లాం బేగ్, బట్టే సంతోష్, కొత్తపల్లి అబ్రహం కుమార్ పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : ఉమ్మడి నల్లగొండ , వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. మండలంలోని ధర్మారం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు : ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ , పాశం సత్యనారాయణ , నిమ్మన గోటి జోజీ , పైళ్ల సోమిరెడ్డి , కుకునూరు విష్ణువర్ధన్ రెడ్డి , లింగాల నర్సిరెడ్డి , పాటీ సబితా రెడ్డి , బాల్యంల సైదులు , వెంకన్న , నాయకులు , తదితరులు పాల్గొన్నారు.